క్లుప్తంగా

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 6 నుంచి 9 తరగతులు, ఇంటర్మీడియట్‌లో మిగిలిన ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని వారు ఈ నెల 6వ తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ప్లానింగ్ కార్యాలయం ప్రారంభం

నేరేడుచర్ల : పట్టణంలో ఇంజనీరింగ్(ప్లానింగ్) కార్యాలయాలన్ని ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ ఆలక సరిత ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, సాయి, లలిత, నాగవేణి, సులోచన, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడికి సన్మానం



కోటయ్యను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు

అర్వపల్లి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రిటైర్డు వ్యవసాయ అధికారి మన్నె కోటయ్యను ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, ఎస్‌కె.సయ్యద్, జాని పాష, భాగ్యమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న లింగయ్య యాదవ్

మద్దిరాల : గొర్రెల పంపిణీ పథకంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.700కోట్ల అవినీతికి పాల్పడి గొల్ల కురుమలకు అన్యాయం చేసిందని, నూతన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమను ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా చాలా మంది గొల్లకురుమలు మోసపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను బయటపెట్టి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గొల్ల కురుమలను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు భూతం వీరన్న, భూతం చలం, కసనబోయిన లింగయ్య, వల్లపు లింగయ్య పాల్గొన్నారు.

సహస్రనామ పుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్రనామ పుష్పార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, బాలభోగం, సేవాకాలం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళశాసనం, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దాతలు నాగరాజుశర్మ–లక్ష్మీదేవి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై శ్రీనివాసచార్యులు, హరీష్‌కుమార్ చార్యులు, మనోహరాచార్యులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చిలుకూరు : ప్రతిఒక్కరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా పోస్టర్‌ను, పాఠశాల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. బడిబాటలో ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



కలెక్టరేట్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, తదితరులు



కలెక్టరేట్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్







కలెక్టరేట్‌లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు ప్రియాంక, బీఎస్. లత



సూర్యాపేట : సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్స మహాలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ జెండా ఎగురవేశారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు.

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ఆవరణ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి కేవీ.సీతారామశాస్త్రి జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

అర్వపల్లి : అర్వపల్లితోపాటు మండల వ్యాప్తంగా ఆదివారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ యాకూబ్, పీఏసీఎస్‌లో సీఈఓ మేడబోయిన రామస్వామి, సెర్ప్ కార్యాలయంలో అధ్యక్షురాలు మంజుల, రైతు వేదికలో ఏఓ శశిధర్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ బాలునాయక్‌తోపాటు వివిధ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వర్దెల్లి కృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పీఎస్‌లో హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అర్వపల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు మోరపాక సత్యం పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రవీందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కృష్ణసందీప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి స్రవంతి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శివతో పాటు పలు కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు.

చెట్లముకుందాపురం గ్రామంలో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గోవిందరావు, తెలంగాణ ఉద్యమకారులు అన్నదేవర నాగార్జున, గడ్డం వెంకన్న, వాస శ్రీనివాసు, నాగరాణి, బుచ్చయ్యచారి, రామాంజమ్మ, మామిడి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఆశాకుమారి, పీహెచ్‌సీలో వైద్యాధికారి భవాని, పీఏసీఎస్‌లో చైర్మన్ మారినేని సుధీర్‌రావు, ఎమ్మార్సీలో ఎంఈఓ గోపాల్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట్ రెడ్డి, పశు వైద్యశాలలో వైద్యాధికారి సంతోష్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాంబాబు జాతీయజెండాను ఆవిష్కరించారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తిరుమలగిరిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.లాజర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ శాంతయ్య, బీఆర్‌ఎస్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్ రెడ్డి, బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

నూతనకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మురళీ, టీఆర్‌ఎస్ కార్యాలయంలో మున్నా మల్లయ్య, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ ప్రణయ్ , పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సైదులు, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ రవి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం కర్ణాకర్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ రాములునాయక్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

నాగారం : మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ బి.బాలునాయక్, ఏఓ కార్యాలయంలో ఏఓ గణేష్, పీఆర్ కార్యాలయంలో డీఈఈ కొండయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్, విద్యుత్ కార్యాలయంలో ఏఈఈ మహేంద్రకుమార్, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పశువైద్యశాలలో డాక్టర్ బత్తుల రవిలు జాతీయజెండాను ఆవిష్కరించారు.

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తుంగతుర్తిలోని జూనియర్ సివిల్‌కోర్టులో జడ్జి ఫర్హీన్‌కౌసర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీను, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బి.లింగయ్య, ఏఓ కార్యాలయంలో ఏడీఏ జగ్గునాయక్, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మహిళా సంఘం కార్యాలయంలో ఏపీఎం నర్సయ్య, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో కృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మధునాయుడు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఉపేంద్ర, మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ భవ్యశ్రీ, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు.



తుంగతుర్తిలోని కోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి ఫర్హీన్‌కౌసర్



సూర్యాపేట : బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్



నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న వైస్ ఎంపీపీ పరమేష్‌గౌడ్



పెన్‌పహాడ్ : తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మద్దిరాల : పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్‌ఐ పసుపులేటి మధునాయుడు



భానుపురి : రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న సభ్యులు



అర్వపల్లిలో జెండాను ఎగురవేస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి



చివ్వెంలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్



నాగారం తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



ఆత్మకూర్ (ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, తదితరులు



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



మద్దిరాల ఎంపీడీఓ కార్యాలయంలో..

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



నాగారం : గోపాలపురంలో ఆర్థికసాయం అందజేస్తున్న కడియం రామచంద్రయ్య



అర్వపల్లి : బియ్యం అందజేస్తున్న మాజీ సర్పంచ్

నాగారం : నాగారం గ్రామ ఆవాసం గోపాలపురం గ్రామానికి చెందిన వంగూరి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిరణ్, మహేష్, బుచ్చిబాబు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పేరెల్లి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబానికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్వింటా బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, పేరెల్లి ఉపేందర్, వెంకన్న, రాములు, గిరి, యల్లయ్య, శైలేందర్, నాగరాజు, కిరణ్, లింగయ్య, బొర్ర వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న యాదగిరిరావు

అర్వపల్లి : నాగారంలో ఈ నెల 9, 10 తేదీలలో జరిగే సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. అర్వపల్లిలో ఆదివారం మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి, కార్యదర్శులు వజ్జె శ్రీనివాస్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కడియం కుమార్, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

పెన్‌పహాడ్ : నకిరేకంటి వెంకన్న ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. వెంకన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం నాగులపాటి అన్నారం గ్రామంలో ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. వెంకన్న చిన్న వయసులో పార్టీ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యుడిగా పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, ధని యాకుల శ్రీను, వీరబోయిన రవి, రాములు, వెంకన్న, తల్లిదండ్రులు భిక్షం, లక్ష్మమ్మ, కార్యదర్శి ఐతబోయిన సత్యం, వెంకన్న, తారమ్మ, నర్సయ్య, మట్టయ్య, లింగయ్య, సతీష్, రవి పాల్గొన్నారు.



వెంకన్న స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

భవనం నిర్మించారు.. వసతులు మరిచారు

- పశువైద్యశాలలో మౌలిక నదుపాయాలు కరువు
- కరెంట్ సౌకర్యం, నీటి వసతిలేని వైనం
- ప్రహరీ గేట్లు విరిగి అధ్వానంగా ఆవరణ



కొత్తగా నిర్మించిన పశువైద్యశాల భవనం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో పశువైద్యశాలకు సొంత భవనం నిర్మించి ఏడాది దాటింది. ప్రస్తుతం ఈ భవనంలోనే పశువైద్యశాలను నడిపిస్తున్నారు. అయితే ఈ వైద్యశాలకు ఏడాది నుంచి విద్యుత్ సౌకర్యం లేదు. భవన నిర్మాణ పనులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయి. దీంతో పశువులకు వచ్చే మందులు భద్రపర్చడం ఇబ్బందిగా మారింది. కొన్ని మందులను తప్పనిసరిగా ఫ్రిడ్జిలో భద్రపర్చాల్సి ఉంటుంది. కానీ ఇంత వరకు ఆస్పత్రికి విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. ఈ భవనం కిటికీల అద్దాలు అప్పుడే పగిలిపోయాయి. అలాగే ఈ ఆస్పత్రికి ముందు ఏర్పాటుచేసిన ప్రహరీ గేట్లు విరిగిపోయాయి. నీళ్ల ట్యాంకు కూడా సరిగాలేకపోవడంతో వినియోగంలో లేదు. ఆస్పత్రి ఆవరణ కంపచెట్లతో నిండింది. ఇప్పటికైనా పశువైద్యశాలలో కనీస వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

అన్ని వసతులు కల్పించాలి



గ్రామంలో పశువైద్యశాలకు సొంతభవన ని ర్మాణం చేపట్టినప్పటికీ క నీస వసతులు లేవు. ఆస్పత్రిలో విద్యుత్ సౌకర్యం, నీటి వసతి కల్పించాలి. ప్రహరీ నిర్మించి గేట్లు ఏర్పాటుచేయాలి. అలాగే భవనంలో తగిన ఫ ర్నిచర్ సమకూర్చాలి. రైతులకు ఎలాంటి ఇ బ్బ ందులు లేకుండా పశువైద్యసేవలు అందించాలి.

– మీలా చంద్రకళ, మాజీ ఎంపీపీ, తిమ్మాపురం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



తిమ్మాపురం పశువైద్యశాలలో నెలకొన్న సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తాం. భవన నిర్మాణం జరిగినప్పుడు కొన్ని వసతులు కల్పించాల్సి ఉంది. నీళ్ల ట్యాంకు సరిగాలేకపోవడంతో నీటి సమస్య ఏర్పడుతోంది. ప్రహరీ లేక ఆకతాయిలు లోపటికి వచ్చి భవనం అద్దాలను పగులగొట్టారు.

– బి. అర్జున్, మండల పశువైద్యాధికారి